




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 23, మార్చి 2026


# మాది పీపుల్స్ బడ్జెట్

- ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకం లబ్ధి
- రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు భీమా పథకం
- అత్యున్నత ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్
- రైతు భరోసా పథకం కింద 3446.94 కోట్లు విడుదల
- అడ్వాన్స్ టెక్నాలజీ తో స్కిల్ యూనివర్సిటీ
- మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2 లో..



**ఖమ్మం, సూర్య బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రజా ప్రభుత్వం , మాది పీపుల్స్ బడ్జెట్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మాది పీపుల్స్ బడ్జెట్ అని,సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉపయోగపడే సంఖ్యలు ఇవి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో పుట్టడం మా అదృష్టం,అని ఈ రాష్ట్రంలో జీవించడం మా భాగ్యం అన్న భరోసాను ప్రభుత్వం కల్పిస్తుందనీ,బిడ్డ పుట్టినప్పటినుంచి చనిపోయే పండు ముదుసలి వరకు ప్రతి ఒక్కరికి ఏదో రకంగా ఒక ప్రభుత్వ పథకం దేశంలో ఎక్కడా లేని రీతిలో ఈ రాష్ట్రంలో అందుతుంది అన్నారు.

## చె'మిర్చి'న రైతు కళ్లు



5 లో..

## చరిత్రని కాలగర్భంలో కలుపుతారా!?.

- వందల ఏళ్ల నాటి ఆలయాన్ని వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయలేరా!
- హనుమాన్ టెంపుల్ తీసేయాలని "హుకుం" జారీ చేస్తున్న సింగరేణి?
- హనుమాన్ టెంపుల్ ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించలేరా
- సింగరేణి అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు



3 లో..

## ఘనంగా ముగిసిన ఉగాది సంబరాలు

-ఆనందింపజేసిన కళా ప్రదర్శనలు




3 లో..

## మామూళ్ల మత్తులో బ్రేక్ ఇన్స్పెక్టర్

-ప్రమాదంలో వోల్వో డ్రైవర్లు
-ఫిట్ నెస్ లేని వాహనాలకు అనుమతులు
-ఓబీ కంపెనీలు..ఇసుక ర్యాంపుల వైపు చూడని అధికారులు
-ఉపన్యాసాలకేనా..నిబంధనలు
-ఆర్టీఏ అధికారులు చర్యలు చేపట్టాలి
- పూనెం సరోజ డిమాండ్



4 లో..

సూర్య

సోమవారం 23, మార్చి 2026

# మాది పీపుల్స్ బడ్జెట్



కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం. సిపెక్ సర్వే ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా బీమా పథకం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందుబాటులోకి తీసుకువచ్చానని,ఆరు రోజుల్లో మూడు రోజుల పాటు రాగిజావ మూడు రోజులపాటు మన బిడ్డలకు పాలు అందిస్తామన్నారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలంటే దేహ దారుఢ్యం కావాలి అని అందుకు పౌష్టిక ఆహారం అవసరమని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎదిగే పిల్లలకు బలమైన ఆహారం ఇస్తే మెదడు చురుకుగా పని చేస్తుందని తెలిపారు.

యుక్త వయసులో తమ కెరీర్ కు సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకునేందుకు

ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మన పిల్లల పట్ల మానవీయ కోణంతోపాటు మన మానవ వనరులను సాన పట్టి వజ్రాలుగా మార్చేందుకు ఈ పథకాలు తీసుకొచ్చామన్నారు.విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇంగ్లీష్ మీడియాని ప్రోత్సహిస్తున్నామని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడం, డైట్ చార్జీలు పెంచడం, ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, అల్పాహారం భోజనం డ్రెస్ పుస్తకాలు అన్ని ఉచితంగా అందిస్తూ వారు చదువుకున్నంత కాలం ఉచితంగా చదివించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ అన్నారు.వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తామని,ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 చొప్పున మంజూరు చేస్తున్నామని,రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండొద్దనేదే మా ప్రభుత్వ లక్ష్యం అని ఎంత త్వరగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే అంత త్వరగా బిల్లులు చెల్లిస్తామన్నారు.

పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్తాం అని

రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా ఇందులో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఈ ప్రభుత్వం మమ్ములను జాగ్రత్తగా చూసుకుంటున్న భరోసా కల్పించామన్నారు.

ఈ ప్రభుత్వం ఉద్యోగులను బాగా చూసుకుంటుంది.

ఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు,రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఈ తరహా పథకం తీసుకొచ్చామని,

ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా . 60 సంవత్సరాల వరకు పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించామన్నారు.

రాష్ట్రంలో అనేక రంగాలకు రాయితీలు కల్పిస్తున్నామని,వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే 68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేసాం. 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా జమ చేస్తున్నామని పేర్కొన్నారు.

ప్రపంచీకరణకు అనుగుణంగా మన బిడ్డలకు నైపుణ్యం నేర్పేందుకు స్కిల్ యూనివర్సిటీని స్థాపించామని,ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పుతున్నాం అని,ఇంటర్ తర్వాత అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు 2000 రూపాయల స్కాలర్షిప్ అందించబోతున్నట్లుస్పష్టం చేశారు.విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్, మన మానవ వనరులకు విదేశాల్లో అత్యధిక డిమాండ్ ఉంది అని మన యువతకు ఆయా దేశాల భాష నేర్పడమే కాదు, అక్కడి రాయబార సంస్థలతో మాట్లాడి పాస్పోర్ట్ వీసా వంటివి టామ్ కామ్ ద్వారా సమన్వయం చేస్తున్నారు.

హాస్టల్లో వైద్యానికి కొరత లేదు అని,10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సహాయం అందుతుందనీ,

ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు.ఇప్పటివరకు 30 వేల మల్టీ స్పెషాలిటీ వసతి కలిగిన బెడ్స్ ఉన్నాయనీ,మొత్తంగా 44,029 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బెడ్స్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. 12,720 బెడ్స్ సెకండరీ స్థాయి హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయి. టిమ్స్, నిమ్స్, తో పాటు ఉస్మానియా కొత్త బిల్డింగ్, సనత్ నగర్, ఎల్బీనగర్ వంటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ కొరితన అందుబాటులోకి తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక వైద్య సదుపాయాలు ఉచితంగా రాష్ట్ర ప్రజలకు అందించనున్నామని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి మోడల్ ద్వారా 13,500 కోట్లు ,జిడిపిలో దేశంలోనే రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచేందుకు క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని తీసుకువచ్చామని,క్యూర్ ద్వారా అవుటర్ రింగ్ రోడ్డు లోపల సర్వీస్ సెంటర్ అభివృద్ధి చేస్తున్నామని ,ప్యూర్ లో ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్ వరకు ఫార్మా, అగ్రి, హౌసింగ్, హెల్త్ పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం, రేర్ లో గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే ధాన్యం, పప్పులకు విలువను పెంచే పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నామని,యూపీఏ ప్రభుత్వం హయాంలో గిరిజనులకు సాగు భూములపై హక్కులు కల్పించాం.

రాష్ట్రంలో వారి భూములు సాగులోకి తెచ్చేందుకు

గిరిజనుల భూములు సాగులోకి తీసుకువచ్చేందుకు 100 శాతం సబ్సిడీతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకువచ్చాం. 6.70 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురాబోతున్నామని,గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతామని అన్నారు.

సన్నధాన్యం సాగుచేసిన రైతులకు బోనస్ రూపంలో రెండు సీజన్లో ఒక్కో ఎకరాకు 25 వేలు జమ అయ్యాయనీ,

వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14 వేల కోట్లు రైతుల పక్షాన ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది. రాష్ట్రంలో 29 లక్షల పంపుసెట్ల ద్వారా రైతులు ఉచితంగా విద్యుత్ సౌకర్యం పొందుతున్నారు.

మన యూనివర్సిటీలను ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్లేందుకు, హార్వర్డ్ , స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలకు టీటుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తుంది. ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు, చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి 400 కోట్లు కేటాయించాం. గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించి అభివృద్ధికి 1000 కోట్లు ఖర్చు చేస్తామంటే హాస్యాస్పదంగా భావించారు కానీ నేడు బడ్జెట్లో కేటాయించామని, చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి గత బడ్జెట్లో 500 కోట్లు కేటాయిస్తే 100 కోట్లు మాత్రమే వారు ఖర్చు చేశారు మిగిలిన 400 కోట్లు ఈ సంవత్సరం వారికే కేటాయించామని,మిగిలిన అన్ని యూనివర్సిటీలకు అదే స్థాయిలో నిధులు ఖర్చు చేయబోతున్నామన్నారు.

యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకానికి 6000 కోట్లు కేటాయించామనీ ,

చరిత్రలో మొదటిసారి గోదావరి పుష్కరాలకు 440 కోట్లు కేటాయించాం. క్యాబినెట్ సబ్ కమిటీ వేసి పనులు ప్రారంభించామని,బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నామన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం కప్పు అని,పేదలకు ఉచితంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రాష్ట్రంలోని మహిళలు ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యంవారి తరఫున ప్రభుత్వం ఆర్టీసీకి విద్యుత్ సంస్థలకు ప్రతినెల బిల్లులు చెల్లిస్తుందనీ,

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా పేదలకు ఆర్థికంగా సహాయపడుతున్నామన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, శాసన సభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వర రావు, నగర కమిటీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అనుబంధ సంఘ సభ్యులు దొబ్బల సౌజన్య వేజెండ్ల సాయికుమార్ సయ్యద్ గౌస్ మొక్క రాజశేఖర్ గౌడ్ కాపా మురళీ కృష్ణ, బ్లాక్ అధ్యక్షులు ఎర్రం బాలగంగాధర తిలక్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మూడుమంతల గంగరాజు యాదవ్ పగడాల మంజుల బుక్క కృష్ణవేణి కిలారి అనిల్ గాదెల ఝాన్సీ కాప సుధాకర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ ఐఎన్టీయూసీ ద్వారానే సాధ్యం




–సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ కేవలం ఐఎన్టీయూసీ ద్వారానే సాధ్యమని సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ పేర్కొన్నారు. ఆదివారం ఐఎన్టియుసి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి లో మెడికల్ బోర్డు నిలిపివేత అంశంపై స్వయంగా ముఖ్యమంత్రి నిలిపి వేయలేదని చెప్పినప్పటికీ,యాజమాన్యంతో మాట్లాడి పునరుద్ధరణ చేయించలేని స్థితిలో ఉన్న ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఏఐటీయూసీ చేతగానితనాన్ని కార్మికులు ఎండగట్టాలని పిలుపునిచ్చారు.సింగరేణి కార్మికులు హక్కులు మరియు సంక్షేమాన్ని సమర్థంగా కాపాడగల సామర్థ్యం కేవలం ఐఎన్టీయూసీకే ఉందని పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమం కోసం ఆదాయపన్ను మాఫీ, కార్మికులకు సొంత ఇంటి పథకం, మెడికల్ బోర్డు పునరుద్ధరణ వంటి అంశాలను ఐఎన్టీయూసీ నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని తెలిపారు.ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవరెడ్డి మరియు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఈ సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందని పేర్కొన్నారు.గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండేళ్లు పూర్తయిన కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టకుండా ఏఐటీయూసీ రాజకీయ ప్రయోజనాలకే పరిమితమైందని ఘాటుగా విమర్శించారు.గుర్తింపు సంఘాలు విఫలమైన ఏఐటియుసి, ఇప్పుడు ధర్నాలు దొంగ దీక్షల పేరుతో కార్మికులను మోసం చేయడానికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సహకారంతో గెలిచిన ఒక్క ఎమ్మెల్యే ఆధారంగా సింగరేణిలో రాజకీయ జోక్యం చేస్తూ, అదే సమయంలో కాంగ్రెస్ పై విమర్శలు చేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.మున్సిపల్ ఎన్నికలలో అక్రమ పొత్తులు స్ట్రక్చర్ మీటింగ్ ను బహిష్కరించడం వంటి చర్యలు కార్మిక సంఘాల బాధ్యతలకు విరుద్ధమని అన్నారు. అనంతరం ఐఎన్టీయూసీ చొరవతోనే మళ్లీ సమావేశం ఏర్పాటు చేయించామని తెలిపారు. కాంగ్రెస్ మద్దతు తీసుకుంటూనే అదే పార్టీని విమర్శించడం సరికాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు భట్టి విక్రమార్క శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాస్ రెడతో చర్చల ద్వారా సింగరేణి కార్మికుల సంక్షేమానికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపారు. వాటిలో ముఖ్యంగా ఉద్యోగాల వయోపరిమితిని 35 నుండి 40 సంవత్సరాలకు పెంపు, కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అమలు, రూ 1కోటి ప్రమాద బీమా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, నైనీ బొగ్గు ఉత్పత్తి ప్రారంభం వంటి ముఖ్యమైన చర్యలు అమలు చేసినట్టు వివరించారు. అదేవిధంగా కార్మికుల సొంతింటి పథకం ఆదాయ పన్ను మాఫీ వంటి ఎన్నికల హామీల అమలుపై మంత్రులతో విస్తృతంగా చర్చించామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, త్వరలోనే వాటికి పరిష్కారం చూపుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.ఈ హామీల సాధన కోసం ఐఎన్టీయూసీ నాయకులు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరావు,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి రాజేశ్వరరావు,సెంట్రల్ కమిటీ మెంబర్స్ రాజేశ్వరరావు కొమరయ్య, పోశం శ్రీనివాస్ మెయిన్ హాస్పిటల్ సెక్రటరీ,మొల సురేందర్ బాబు జేవిఆర్ఓసి ఫిట్ సెక్రటరీ సీతారామరాజు, ఎస్ రాజు, మోహన్, రాయమల్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఉగాది సంబరాలు









**-ఆనందింపజేసిన కళా ప్రదర్శనలు**

పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)- పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి జరిగిన ఉగాది సంబరాలు అట్టహాసంగా జరిగి ఆదివారంతో ముగిశాయి.గత 22 సంవత్సరాలుగా పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలను మూడు నాలుగు రోజులపాటు రాష్ట్రస్థాయి కళాకారులు ప్రదర్శనలు ఏర్పాటు చేస్తూ వస్తుంది. అదేవిధంగా ఈ ఏడాది కూడా కవులు, కళాకారులు, సమ్మేళనలతో, జానపద నృత్యాలు, భరతనాట్యం, కూచిపూడి, హాస్యవల్లరి, మిమిక్రీ లాంటి కళా ప్రదర్శనలతో స్థానిక వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణం పట్టణ ప్రజలకు చక్కని ఆహ్లాదాన్ని కలిగించాయి. మొదటి రోజు ఉత్సవాలను స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కె సుజాత, మేయర్ మూడు గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, పాల్వంచకు చెందిన కార్పొరేటర్‌లను ఎమ్మెల్యే కూనంనేని ఘనంగా సన్మానించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాలోత్సవ్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్ బాబు హాజరయ్యారు. కళాకారుల ఆట, పాట, ఖమ్మం వారి హాస్యవల్లరి ప్రేక్షకులను బాగా అలరించాయి. మూడవరోజు జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి కథ రచనల పోటీ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, కోనేరు సత్యనారాయణ, కార్పొరేటర్ సింధు తపస్వి, నాగ సీతారాములు, కొత్త వెంకటేశ్వరరావు, మహిపతి రామలింగం, కొలను ఎల్లారెడ్డి, ముత్యాల విశ్వనాథం, కళాపరిషత్ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు, అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ బుచ్చయ్య, గొర్రె పాటు రమేష్, టి లింగమూర్తి, ఎన్ పి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన సాయి ఎక్సలెంట్ పాఠశాల విద్యా కుసుమాలు

**-వ్యక్తం చేసిన తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు**





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశానికి మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థులు అర్హత సాధించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో కృషి చేస్తే జాతీయ స్థాయిలో అద్భుతాలు సాధించవచ్చని సాయి ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థులు మరోసారి నిరూపించారు.కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మకమైన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను సాయి ఎక్సలెంట్ పాఠశాలకు చెందిన ఎస్ నిస్సీ షారోన్,బి విష్ణులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 6వ తరగతి ప్రవేశానికి ఎంపికయ్యారు.విద్యార్థులు ఎంపిక కావడానికి పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు కృషి ఎంత ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రతిభవంతులను చేసి వారి ప్రతిభను వెలికి తీయడంలో సాయి ఎక్సలెంట్ పాఠశాలకే సాధ్యమనడంలో సందేహం లేదని నిరూపించుకున్నారు. విద్యార్థులు నవోదయలో అర్హత సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు,పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ప్రతి విద్యా సంవత్సరంలో నవోదయ, ఏకలవ్య, మోడల్ స్కూల్, గురుకులాలలో తమ సాయి ఎక్స లెంట్ స్కూల్ విద్యార్థులు అర్హత సాధించడం జరుగుతుందన్నారు.ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరుగుతుందని, అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు విద్య బోధన అందించడం జరుగుతుందన్నారు. పల్లెకు పట్టణ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఏడాది విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో డిజిటల్ క్లాసెస్ నిర్వహించడం జరుగుతుందని కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. జూలూరుపాడు,చండ్రుగొండ, సుజాతనగర్ మండలాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను సాయి ఎక్స లెంట్ పాఠశాలలో చేర్పించాలని కరస్పాండెంట్ ఆరిపోయిన కృష్ణ ప్రసాద్ కోరారు.

# చరిత్రని కాలగర్భంలో కలుపుతారా!?.

- వందల ఏళ్ల నాటి ఆలయాన్ని వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయలేరా!
- హనుమాన్ టెంపుల్ తీసేయాలని "హుకుం" జారీ చేస్తున్న సింగరేణి?
- హనుమాన్ టెంపుల్ ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించలేరా
- సింగరేణి అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ఎన్నో ఏళ్ల చరిత్ర గల 7 ఇంక్లైన్ హనుమాన్ టెంపుల్ ఓసి మూలంగా అక్కడి నుండి టెంపుల్ ను తీసివేయాలంటూ సింగరేణి యాజమాన్యం భక్తులపై హుకుం జారీ చేయడం చూస్తుంటే సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. వందల ఏళ్ల నాడు ఏర్పాటైన ఆంజనేయ స్వామి దేవాలయం భక్తులు తీసివేయాలంటూ ఒత్తిడి తీసుకొని వస్తుందని తెలుస్తోంది. దేవాలయాల చరిత్రను సింగరేణి యాజమాన్యం కాల్ గర్భంలో కలిపేందుకు ప్రయత్నించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ భక్తులు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల సైతం యాజమాన్య వైఖరిపై మండిపడుతున్నారు. సింగరేణి బొగ్గు గనుల విస్తరణలో భాగంగా కొన్ని ప్రాంతాల్లో గ్రామాలకు గ్రామాలు కొట్టుకుపోయిన సందర్భంలో యాజమాన్యం సదరు బాధితులకు స్వయంగా ఇల్లు నిర్మించి ఇవ్వడం జరిగిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో వందల ఏళ్ల నాటి ఆలయం కాలగర్భంలో కలిసిపోకుండా యాజమాన్యమే అదే ప్రాంతంలో స్థలాన్ని కేటాయించుటమే కాకుండా దేవాలయాన్ని నిర్మించాలని, అదే ఆలయంలో హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టింపజేయాలని విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల డిమాండ్ చేస్తున్నారు. బొగ్గు నిక్షేపాలు వెలికి తీసే సమయంలో యాజమాన్యంతో పాటు ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కూడా అనేక అవంతరాలను ఎదుర్కొంటూనే ఉంటారు. ప్రజలను సైతం మెప్పించగలిగి బొగ్గు వెలుగు తీతకు అవసరమైన భూసేకరణ చేస్తూనే ఉన్న యాజమాన్యం ఈ విషయంలో మీనమేషాలు లెక్కించడమేమిటంటే ప్రశ్నలు తెలుపుతున్నాయి. సింగరేణి అధికారులు సూచించిన మేరకు ఆ యొక్క గుడిని అక్కడ నుండి మరొక చోటికి మార్చాలన్నా సింగరేణి యాజమాన్యం భక్తులు గుడి డెవలప్మెంట్ కు సంబంధించి స్థలాన్ని కేటాయించడంతోపాటు దేవాలయాన్ని నిర్మింప చేయాలని భక్తులు కోరుతున్నారు. అయితే ఈ విషయాన్ని ఏరియా కు చెందిన అధికారులు సింగరేణి ఉన్నతాధికారులకు తెలియజేస్తే అధికారులు మాత్రము ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆ యొక్క స్థలం ఇవ్వడంపై స్పష్టమైన హామీ ఇవ్వకుండా దోబూచులు ఆడడంలో ఆంతర్యం ఏమిటని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముందుగా టెంపుల్ ని తీసివేయాలి అని ఆంక్షలు పెడుతున్నారని తెలుస్తోంది.భక్తుల మనోభావాలు అర్థం చేసుకొని సింగరేణి యాజమాన్యం భక్తులు కోరే చోటా టెంపుల్ ని కట్టి నిర్మించి పూజలు నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై సింగరేణి యాజమాన్యం చెరువు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. యాజమాన్యమై ముందుకు వచ్చి పురాతన దేవాలయంగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించడంతోపాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తుందో లేదో.. వేచి చూడాల్సిందే.

## ఉగాది పురస్కారాలలో గోచికొండ శ్రీదేవికి పద్మశాలి సేవా అవార్డు

ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో తెలంగాణ మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవికి పద్మశాలి సేవ అవార్డు లభించింది. హైదరాబాదులో ఉగాది రోజున పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు శ్రీదేవి గత 20 సంవత్సరాలుగా పద్మశాలి సంఘంలో పలు సేవలు అందిస్తూ, యువకులు, మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా వివిధ రంగాలలో ఎదగాలని అనేక కార్యక్రమాలు నిర్వహించారు.అంతే కాకుండా హైద్రాబాద్‌లో జరిగే అన్ని పద్మశాలిల కార్యక్రమంలో పాల్గొనేవారు.ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం లో కూడా వీరు ఉత్సాహంగా పనిచేస్తున్నారు. సుమారు 8వేల మంది పద్మశాలి లకు సుపరిచితురాలుగా ఉంటూ పద్మశాలి ఉగాది పురస్కారాల లో అవార్డు పొందినందుకు శ్రీదేవి సంతోషం వ్యక్తం చేశారు. దారు సిరిమల్లె రాజు,వైస్ ప్రెసిడెంట్ గోచికొండ సంజీవరావు, వైస్ ప్రెసిడెంట్ ఆడెపు నరసింహ రావు, వైస్ ప్రెసిడెంట్ మామిడి రమాకాంత్, వైస్ ప్రెసిడెంట్ దోమల మహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సిరిమల్లె రమేష్, కోశాధికారి సిరిమల్లె నాగరాజు, కార్యదర్శి జోగు సతీష్ కుమార్, కార్యదర్శి కర్నాటి వెంకట రాజు, జాయింట్ సెక్రటరీ మొగ్గల శామ్ కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వలపడసు రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోచికొండ ఈశ్వర్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందకట్ల బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట కిశోర్, వడ్డికశెర్ల రాహుల్ లు శుభాకాంక్షలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకం పై ఆధ్యాత్మికవేత్త గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలు అమానుషం

**- ఆధ్యాత్మిక ప్రవచనాలను వదిలి వ్యంగ్య పూరిత వ్యాఖ్యలు సిగ్గుచేటు**
**- ఎందరో నిరుపేద విద్యార్థులకు అన్నపూర్ణ ప్రధాయని మధ్యాహ్న భోజన పథకం**
**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు ఏం టెక్ మహేందర్**



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)-మధ్యాహ్న భోజన పథకం పై ఆధ్యాత్మికవేత్త గరికపాటి నరసింహారావు వ్యంగ్య వ్యాఖ్యలు అమానుషమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు ఎంటెక్ మహేందర్ విమర్శించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం అనేది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొప్ప కార్యక్రమమని,అటువంటి కార్యక్రమం పట్ల వ్యంగ్య వ్యాఖ్యలు చేయడమే కాకుండా "విద్యార్థులను శోభనపు పెళ్లి కొడుకుల్లాగా తయారవుతారు" అంటూ కించపరిచేలా మాట్లాడటం సరైన విధానం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి దశలోని పిల్లలలో ఆకలి, పోషకాహార లోపం మరియు పాఠశాల హాజరు శాతం తక్కువగా ఉండడం వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమం మధ్యాహ్న భోజన పథకమని పాఠశాల పిల్లలకు ఉచిత మరియు పోషకమైన భోజనం అందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని, అటువంటి ఈ పథకం అనేక సానుకూల ప్రభావాలను చూపించిందని పేదరికం కారణంగా తమ పిల్లలను పాఠశాలలకు పంపలేని చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉచిత పోషకాహారం అందించడానికి ఆసక్తిగా చూపి నిరుపేద పిల్లలను పాఠశాలలకు పంపించడానికి ప్రోత్సహించినటువంటి గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఈ యొక్క మధ్యాహ్న భోజన పథకం ద్వారా పాఠశాలలకు వెళ్లే పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగిందని అటువంటి యొక్క కార్యక్రమం పట్ల గరికపాటి నరసింహారావు కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు "అన్నం తినే వాడికి కోడిగుడ్డు పెట్టడం ఎందుకు.." బుద్ధుందా లేదా చదివితే చదువుకోమను లేకపోతే వెళ్లిపోమను కోడుగుడ్డు కోసం పాఠశాలకు వస్తావా. అనే మాటలు నోరు జారడం కాదు అందులో ఎన్నో ఏళ్ల నుండి కడుపులో పేరుకుపోయిన కక్ష విద్వేషం లాగా ఉందని ఆ విద్వేషం పేద పిల్లలు కింది కులాల పిల్లలు చదువుకోవడం మీద ఉంది. అందరూ అన్ని కులాల వారు చదువుకుంటే ఆధిపత్య కులాల వారికి ఎవడు సేవ చేస్తాడనే ఆలోచనతోనే ఆధ్యాత్మికవేత్త గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచనాలను వదిలి సంక్షేమ కార్యక్రమాలు అయిన మధ్యాహ్న భోజన పథకం పై పిచ్చి ప్రేలాపనలు మాట్లాడారని,ఆధ్యాత్మిక ప్రవచనాల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి మధ్యాహ్న భోజన పథకాన్ని మెరుగుపడడానికి రాష్ట్ర ప్రభుత్వాలకి సూచనలు చేయాలి కానీ ఇటువంటి వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.సరస్వతి జ్ఞానం ఉన్న ఇటువంటి వ్యక్తులు బడుగు బలహీన అణగారిన వర్గాల వారికి సరస్వతి కటాక్షం అందించేలా హితవులు పలకాలే గాని అక్కసు వెళ్లగక్కుతూ ఇటువంటి వ్యాఖ్యలు చేయడం నీచమైన పని అని ఇప్పటికైనా సభ్య సమాజాన్ని క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు.

# మామూళ్ల మత్తులో బ్రేక్ ఇన్స్పెక్టర్



**-ప్రమాదంలో వోల్వో డ్రైవర్లు**
**-ఫిట్ నెస్ లేని వాహనాలకు అనుమతులు**
**-ఓబీ కంపెనీలు..ఇసుక ర్యాంపుల వైపు చూడని అధికారులు**
**-ఉపన్యాసాలకేనా..నిబంధనలు**
**-ఆర్టీఏ అధికారులు చర్యలు చేపట్టాలి**
**- పూనెం సరోజ డిమాండ్**

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-మణుగూరు సింగరేణి ఏరియాలోని దుర్గ,గౌరవ్ ఓబీ కంపెనీలలో నడిచే వోల్వో వాహనాలు ఫిట్ నెస్ లేకుండానే ఎన్నో ఏళ్లుగా కాలం వెళ్లదీస్తున్నారని..ఎటువంటి రక్షణ నియమాలను పాటించకుండానే ఓబీ కంపెనీల మణుగూరు ఏరియా బాధ్యులు వ్యవహరిస్తున్నారని మణుగూరు అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు.వోల్వో వాహనాల్లో ఉండాల్సిన కనీస వసతులు కూడా లేకుండా డ్రైవర్ల చేత ప్రమాదకరమైన పనులు చేయించుకుంటున్నారని అన్నారు.డ్రైవర్లు కూర్చుని డ్రైవింగ్ చేసే సీట్లు కూడా సరిగా లేవన్నారు.ఫిట్ నెస్ లేని వాహనాలతో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని..కానీ డ్రైవర్లు ఎవరైనా నిజాలను బయటకు చెబితే ఉద్యోగం నుండి తీసేస్తామని కూడా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు.ఇదంతా చూడాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో కనీసం మణుగూరు రాకుండా ఓబీ కంపెనీల నిర్వాహకులకు సలాం కొడుతున్నారన్నారు. మరోవైపు రక్షణ చర్యలపై దృష్టి పెట్టాల్సిన అధికారులు నిద్ర నటిస్తున్నారని సరోజ ఆరోపించారు.ఓబీ కంపెనీల పరిస్థితి ఇలా ఉంటే ఇసుక ర్యాంపుల పరిస్థితి ఇంకా అగమ్యగోచరంగా ఉందన్నారు.ఇసుక ర్యాంపుల వద్దకు వచ్చే లారీ డ్రైవర్లు అధికంగా మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారన్నారు.లారీల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు మృత్యువాత పడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. లక్షల రూపాయల జీతాలు తీసుకునే కొందరు అక్రమ ధన దాహం వల్ల సామాన్య ప్రజలు ఎందుకు ఇబ్బందులు పడాలని ప్రశ్నించారు.డ్రైవర్లకు నియమ నిబంధనల పేరిట ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే సంబంధిత శాఖల అధికారులు ముశీదు ఓబీ కంపెనీల్లో ఉన్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కోరారు.మణుగూరు ఓబీ కంపెనీల్లో జరిగే అనేక ప్రమాదాలు బయటకు పొక్కకుండా అటు సింగరేణి అధికారులు ఓబీ నిర్వాహకులు జాగ్రత్తలు పడుతున్నారని ఆరోపించారు.అసలు బ్రేక్ ఇన్స్పెక్టర్ తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తే అసలు ప్రమాదాలకు తావే లేదన్నారు.ఇప్పటికైనా ఆర్టీఏ అధికారులు మణుగూరులోని ఓబీ కంపెనీలలోని ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండీ షబానా,కోరి శ్యామల, దేరంగుల సుజత, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజ, హేమలత, పాల్గొన్నారు.పాల్గొన్నారు.

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పునర్ వైభవం

**- ఎమ్మెల్యే కూనంనేని నిరంతర కృషి**
**-ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి సిపిఐ పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుంది**
**-కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనుల కోసం రూ. 15 లక్షల నిధులు మంజూరు**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం,సూర్య(మేజర్న్యూస్)- అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పునర్ వైభవం కోసం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విశేషంగా కృషి చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నూతన అధ్యక్షులు మందా హనుమంతు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన తొలి సమావేశానికి ఆయనతోపాటు కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాసాబీర్ పాషా మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రయోజనాల కోసం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనుల నిమిత్తం ఎమ్మెల్యే కూనంనేని ఇప్పటికే రూ15 లక్షల నిధులను మంజూరు చేశారని, భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి దీనిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బహుజన వర్గాల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. సామాజిక చైతన్యం, పేదల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కమిటీ నాయకులు కూసపాటి శ్రీనివాస్, మద్దెల శివ కుమార్, సలిగంటి శ్రీనివాస్, కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు,కంచర్ల జమలయ్య, కమ్యూనిటీ హాల్ కమిటీ సభ్యులు మధుసూదన్, చిన్ని, పీక కృష్ణ, గుండా రమేష్, పాల్, భూపేష్, మహిళా సభ్యులు కనుకుంట్ల రాములమ్మ, కరీష రత్నకుమారి, మంద నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఉగాది వేడుకలు

**-పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలో జాతీయ రహదారి పక్కన గల వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ పరాభవనామ తెలుగు సంవత్సర-2026, ఉగాది వేడుకల చివరి రోజు ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని (సత్యనారాయణ),ముత్యాల విశ్వనాథం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అహుతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు ఎన్నో వ్యయప్రయాసల కోర్చి ఎలాంటి ఆటంకం లేకుండా రాష్ట్రం నలుమూలల నుండి కవులు, కళాకారులను ఉత్సవాలకు హాజరయ్యేలా చేసిన నిర్వాహకుల కృషిని అభినందించారు.అదేవిధంగా కార్పొరేటర్లను సన్మానించి,కళాకారులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు నాగా సీతారాములును పట్టు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళా పరిషత్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బిక్కసాని సుధాకర్, అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, డాక్టర్ బుచ్చయ్య, లింగమూర్తి, నాయుడు, రమేష్,ఎల్లారెడ్డి, వ్యాఖ్యాతగా నరసింహ కుమార్,కార్పోరేటర్ లు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# చె'మిర్చ్'న రైతు కళ్లు





ఖమ్మం (సూర్య బ్యూరో):
మధిర మండల పరిధి లోని ఆత్కూరు సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం చేసిన నిర్వాకాల కారణంగా రైతుల గుండెల్లో ఆరని మంటలు రేగుతున్నాయి. రైతుల కళ్ళు చెమిర్చాయి పరిమితికి మంచి సరుకును నిల్వ వంటి యాజమాన్య నిర్లక్ష్య వైఖరుల కారణంగా ఇప్పుడు అమయాక అన్నదాతలు రోడ్డున పడే పరిస్థితి దాపురించి మిర్చి రైతులు సర్వం కోల్పోయారు. నష్టాన్ని పూడ్చే అన్ని దారులూ వారికి మూసుకుపోయాయి. ఇన్సూరెన్స్‌కు కూడా యాజమాన్యం రీసెంట్ గా పునరుద్ధరించడంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగి కోల్డ్ స్టోరేజీ ప్లాంట్ నిర్వాహకుల నుంచి డబ్బు కట్టిస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందంటున్నారు స్థానికులు. మార్కెటింగ్ శాఖ గణాంకాల ప్రకారం.. సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీలో 300 మంది రైతులు తమ మిర్చి పంటను ఉంచారని తెలుస్తోంది. రైతులకు సంబంధించి రూ. 25 కోట్లు విలువైన 28 వేల బస్తాలు నిలువ ఉన్నాయి. ఈ కోల్డ్ స్టోరేజ్ లో ఏపీలోని గంపలగూడెం తెలంగాణలోని బోనకల్లు మధిర మండలాల రైతులు తమ మిర్చి బస్తాలను నిలువ ఉంచారు. కష్టార్జితం అంతా బుగ్గిపాలు కావడంతో కర్షకులు కన్నీటి పర్యాయంతమయ్యారు. 15 ఏళ్ల క్రితం దెందుకూరు సమీపంలో వల్లభా కోల్డ్ స్టోరేజ్ లోను ఇదే తరహాలో అగ్ని ప్రమాదం జరిగింది అక్కడ కూడా రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేసుకున్నారు.

### ప్రాథమిక విచారణ

ప్రాథమికంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు, ఇన్సులేషన్ పదార్థాల వల్ల మంటలు వేగంగా చెలరేగటానికి కారణమని విచారణలో తేల్చారు. అసలు ప్రమాదానికి కారణం అనే విషయాలు లోతుగా విచారిస్తే తప్ప తెలియదు. ఆదివారం ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సాయి బాలాజీ పోలీస్ స్టోరీ సందర్శించి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఆదుకుంటామని అన్నారు. అనంతరం మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ ని పరిశీలించి ప్రమాదాన్ని గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా భీమా సంస్థల నుండి బీమా సొమ్మును రైతులకు అందజేయాలని సూచించారు.



# సాయి బాలాజీ గోల్డ్ స్టోరేజ్ రైతులకు న్యాయం చేయాలి

## - ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలి
## -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

మధిర, సూర్య మేజర్ న్యూస్ :
మధిర మండల పరిధిలోని ఆత్కూరు సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం జరగాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఒక్కో మిర్చి బస్తాకు తక్షణ సహాయం కింద 2 వేల రూపాయలు అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి రైతులు ఆరు కాలము శ్రమించి అనేక చీడ పీడల నుండి పంటను కాపాడుకోవడం కోసం పురుగుమందుల కోసం ఎరువుల కోసం అనేక చోట్ల అప్పులు చేసి ధరలు గిట్టుబాటు కాక కోల్డ్ స్టోరేజి నందు తమ పంటను నిల్వ చేసుకోవడం కోసం తరలించగా తమ కలలను చిదిమేస్తూ సంభవించిన ఈ అగ్ని ప్రమాదంలో తన శ్రమంత బుగ్గిపాలు అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని అలాంటి రైతులను తక్షణం ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని ముఖ్యంగా మధిర నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న డిప్యూటీ సీఎం మరియు ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి తక్షణ సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు నిర్దిష్ట గడువులోగా జరిగిన పంట నష్టానికి నికరంగా సహాయం అందిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం వల్ల రైతులలో కొంత



ఆందోళన తగ్గించవచ్చు అని వారికి మనోధైర్యాన్ని అందించవచ్చు అని అన్నారు ప్రభుత్వ యంత్రాంగం అధికారులు వీలైనంత త్వరగా రైతులకు సహాయం అందించే దానికోసం కృషి చేయాలని తెలియజేశారు రైతులకు న్యాయం జరిగేంత వరకు సిపిఎం పార్టీ మరియు తెలంగాణ రైతు సంఘం అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి పార్టీ సీనియర్ నాయకులు మందడపు ఉపేంద్ర రావు షేక్ ఉద్దండు సాహెబ్ చావా నరేష్ మరియు బాధిత రైతులు పాల్గొన్నారు..

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):
ఇటీవల వచ్చిన గాలి దుమారానికి అనేకమంది రైతుల మొక్కజొన్న నేల కొరిగిందని వాటిని ప్రభుత్వ అధికారులు కనీసం పరిశీలించడానికి కూడా రాలేదని ఇదే ఇప్పుడు మన రాష్ట్రంలో ఉన్న రైతు ప్రభుత్వం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, మాజీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు లు ప్రభుత్వాన్ని ఏద్దేవా చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విస్తృతంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎకరానికి 27 క్వింటాల్లే కొంటామని నిబంధనను ఎత్తివేసి ఎంత పండితే అంత పంట కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల గాలి దుమారానికి మొక్కజొన్న నేలకొరిగి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత, గుడ్డూరి ఉమా, నోముల పుల్లయ్య, తెల్లాకుల శ్రీనివాసరావు, పసుపులేటి నరేష్, దొండపాటి సత్యనారాయణ, కేతినేని నాగేశ్వరరావు, దొప్ప కొరివి వీరభద్రం, కందికొండ శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, గుడిపూడి వెంకటేశ్వరరావు, గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి మైక్ సెట్ వితరణ..రాంకిషోర్



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణిటకారేపల్లి మార్చి 22ఉమండల పరిధిలోని సీతారాంపురం పంచాయితీ అనంతరం తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన గిరిజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్,భూక్య కిషన్- విజయలక్ష్మి దంపతులు, వారి కుమారులు భూక్య రూపేష్ నాయక్ లు ఆలయానికి మైక్ సెట్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోత్ హారు,వాంకుడొత్ నరేష్ నాయక్,యువకులు సతీష్ ,అఖిల్,అనిల్, సాయి తేజ పాల్గొన్నారు.

## దశ దిన కర్మకు హాజరైన గ్రామ సర్పంచ్ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు



కల్లూరు సూర్య న్యూస్ మార్చి 22 :
మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన నల్లగట్ల రాజమ్మ ఇటీవల మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే అందులో భాగంగా ఆదివారం ఆమె దశ దిన కర్మకు గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా తన అనుచరులతో హాజరై రాజమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అందులో భాగంగా అదే గ్రామానికి చెందిన ఇటీవల ప్రమాద వశాత్తు కింద పడి కాలు విరిగిన విషయాన్ని ఆయన తెలుసుకొని రాజేష్ నివాస గృహనికి వెళ్లి అతనిని పరామర్శించారు అనంతరం ప్రమాదం జరిగిన తీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు ఈ కార్య క్రమంలో గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

-వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
-డ్యూటీకి హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ
-మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





మధిర, సూర్య మేజర్ న్యూస్ : విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిచే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు .ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, డయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని సూచించారు. ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను ఆయన పరిశీలిం చారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు



ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవా లను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యు లర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పాత కమలాపురం సర్పంచ్ దశదినకర్మలకు హాజరైన సర్పంచులు..

సర్పంచుల సంఘం నుండి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణిటకారేపల్లి మార్చి 22ఉ సింగరేణి మండల పరిధిలోని పాత కమలాపు రం సర్పంచ్ తేజావత్ బాబురావు ఇటీవల ఆర్టితోపుతో మృతి చెందటం అందరికీ తెలిసిన విషయమే. ఆదివారం పెద్దకర్మకు సింగరేణి మండల సర్పంచులు బాబురావు కుటుంబానికి సింగరేణి సర్పంచుల సంఘం తరపున 20000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతి చెందిన సర్పంచ్ బాబు రావు సతీమణికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ బి రామదాసు నాయక్ వీసా మూతి వీరస్వామి, దండు రవి అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

– డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





బోనకల్ సూర్య( మేజర్ న్యూస్): ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను, గుత్తేదారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ లో నూతనంగా నిర్మితమ వుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పను లను వాటి పురోగతిని అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలు స్వయ ంగా సందర్శించి వాటి ప్రగతి పై సమీక్ష నిర్వహించారు. జూనియర్ హాస్టల్, సీనియర్ అకాడమిక్ భవనాలు, బ్లాక్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. మెకానికల్ సైన్స్ మ్యాథమెటిక్స్ కంప్యూటర్ ల్యాబ్ యొక్క భవన నిర్మాణాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యకు ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని మరోసారి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం విద్య కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయి భవిష్యత్ తరాల వారి కోసం చేసే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాల్లో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దు అని అధికారులను ఆదేశించారు. ఈ పాఠశాలలు కేవలం భవనాలు మాత్రమే కాకుండా రేపటి తరాలను తీర్చిదిద్దే దార్శనిక దేవాలయాలుగా నిలవాలని పేర్కొన్నారు.

# ఖమ్మంలో 'ఐసీఏఐ' శాఖ ప్రారంభం

## – నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం







ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

ఖమ్మంలో ఐసీఏఐ శాఖ ఏర్పాటు కావడం ఇక్కడి చార్టర్డ్ అకౌంటెంట్లకు, విద్యార్థులకు వరం లాంటిదని పేర్కొన్నారు. సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు సీఏ శ్రీధర్ ముప్పాళ మాట్లాడుతూ, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ఈ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.స్థానిక సీఏ విద్యార్థులకు మెరుగైన శిక్షణ మరియు వనరులు కల్పించడమే తమ ప్రాథమిక లక్ష్యమని నూతన చైర్మన్ సీఏ శివ రామకృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ప్రకటించారు .దేశవ్యాప్తంగా అకౌంటింగ్ రంగంలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పే 'ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా' తన నూతన శాఖను ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా 2026-27 సంవత్సరానికి గాను నూతనంగా ఎన్నికైన మేనేజింగ్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. నూతన కార్యవర్గ వివరాలు:ఖమ్మం శాఖ ప్రథమ చైర్మన్‌గా సీఏ కె. శివ రామకృష్ణ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు.వైస్ చైర్మన్: సీఏ పి. మంద కృష్ణ సెక్రటరీ (కార్యదర్శి): సీఏ పి. మురళీ కృష్ణ ప్రసాద్, ట్రెజరర్ (కోశాధికారి): సీఏ ఎం.ఎన్.ఎస్. కార్తీక్ రెడ్డి సికాసా చైర్మన్: సీఏ ఇ. లక్ష్మి తేజస్విని, సభ్యులు: సీఏ ఎస్.వి. సందీప్, కార్యక్రమానికి ఎస్ఐ ఆర్సీ (SIRC) చైర్మన్ సీఏ సుబ్బారావు ముప్పాళ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఎస్ఐఆర్సీ వైస్ చైర్మన్ సీఏ సునీల్ కుమార్ మండవ, ఎస్ఐఆర్సీ సభ్యులు సీఏ భాను నారాయణ రావు వై.వి., మరియు యర్రా తిరుపతయ్య ప్రత్యేక



అతిథులుగా పాల్గొని నూతన కమిటీకి దిశానిర్దేశం చేశారు.భారీగా తరలివచ్చిన సీఏలు:ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఖమ్మం పట్టణంతో పాటు కొత్తగూడెం, మిర్యాలగూడెం, సూర్యాపేట ప్రాంతాలకు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్లు భారీగా తరలివచ్చారు.



# నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అవలంబించాలి

**-ఎడిఎ తాతారావు,-కృషి విజ్ఞాన కేంద్రం సాంకేతిక పరిజ్ఞానం వైపు రైతులు అడుగులు**

**-కృషి విజ్ఞాన కేంద్రం జిల్లా డైరెక్టర్ భరత్**

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) -**



నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రైతులు అధిక లాభాలు పొందాలని ఏడిఏ తాతారావు అన్నారు. మండలం పరిధిలోని సోంపల్లి గ్రామంలోని ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి పొలంలో డోన్ వినియోగంతో వరి విత్తనాలను వెదజల్లిన పంట పొలాన్ని పరిశీలించారు.ఈ సందర్భ ంగా మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం ప్రోత్సాహం, వ్యవసాయ శాఖ సహకారంతో రబీ పంట సాగులో గత కలెక్టర్ జితిస్ వి పాటిల్ ఆధ్వర్యంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా డ్రోన్ వినియోగించి విత్తనాలు వెదజల్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలంలో మొదటిసారి డ్రోన్ వినియోగించి విత్తనాలు వెదజల్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అప్పటి కలెక్టర్ జితిస్ వి పాటిల్ నూతన సాంకేతిక అదనపు ఆదాయం కలిగిన పంటలను సాగు చేయాలని సూచించారని తెలిపారు. పామాయిల్, ములగా సాగు, కొర్రమీను , పంటల వైపు దృష్టిస అన్నారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డైరెక్టర్ టి భరత్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయంలో పెనుమార్పులు వచ్చినట్టు వ్యాఖ్యానించారు. డ్రోన్ విని యోగంతో విత్తనాలు వెదజల్లడమే కాకుండా గుళికలు, మందులు పిచికారి మొదలగు కార్యక్రమాలు చేయవచ్చని సూచించారు. వ్యవసా యాంత్రీకరణ పెరగాలి,నాణ్యమైన ఉత్పత్తుల పెరగాలనీ సూచించి రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 10 డ్రోన్లను మంజూరు చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ కలెక్టర్ సూచన మేరకు కృషి విజ్ఞాన కేంద్రం,వ్యవసాయ శాఖ సలహాలు సూచనలతో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో అదనపు ఆదాయం కలిగిన పంటలను సాగుచేస్తూ అధిక దిగుబడులు,లాభాలు గడిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మామకన్ను సబ్‌స్టేషన్‌లో 33కేవీ వోల్టేజ్ బూస్టర్ ఏర్పాటు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-**



మండల పరిధిలోని మామకన్ను సబ్‌స్టేషన్‌లో 33కేవీ వోల్టేజ్ బూస్టర్‌ను ఆదివారం విజయ వంతంగా చార్జ్ చేశామని సూపరింటెం డింగ్ ఇంజనీర్ జి. మహేందర్ తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 6 యూనిట్ల 33కేవీ వోల్టేజ్ బూస్టర్లు ఏర్పాటు చేశామని, వీటి వల్ల వోల్టేజ్ స్థాయి మెరుగుపడిందనీ పేర్కొ న్నారు. ఈహెచ్‌టీ ఎల్లందు నుండి సరఫరా అయ్యే రేడియల్ 33కేవీ మామకన్ను ఫీడర్‌పై భారాన్ని తగ్గించడం ద్వారా ఈ లైను మొత్తం పొడవు 78.5 సర్క్యూట్ కిలోమీటర్లు గుండాల, మామకన్ను, ఆళ్లపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు మెరుగైన వోల్టేజ్ అందుతుందన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా మరింత మెరుగుపరచడానికి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

**-కేంద్రం వ్యవసాయ కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించాలి**

**- రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి**

**-ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జాటోత్ కృష్ణ డిమాండ్**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-**



అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ 12 వేలు ఇస్తానని హామీ ఇచ్చారనీ నేటికి హామీ అమలు కాలేదని,వెంటనే ఆ హామీని అమలు చేయాలని ఏఐపికెఎస్ జిల్లా కార్యదర్శి జాటోత్ కృష్ణ డిమాండ్ చేసారు.ఈ నెల 24,25 తేదీలలో కామారెడ్డిలో జరిగే అఖిలభారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కృష్ణ కోరారు.దీనిలో భాగంగా మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఎం రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కృష్ణ విడుదల చేసారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క ఎకరా లోపు భూమి ఉన్న 24.22 లక్షల మంది,రెండు ఎకరాల వరకు ఉన్న 17.02 లక్షల మంది నిరుపేదలు ఉన్నారని వీరికి తమ భూమిలో ఏడాది మొత్తం పని దొరికే పరిస్థితి లేదని,ఇతర కూలి పనులపై ఆధారపడుతున్నారని కనీస జీవనం కల్పించడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతని గుర్తు చేసారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలను సమగ్రంగా గుర్తించి రూ 12వేలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు.వ్యవసాయ కూలీలకు (ఎన్ఆర్ఈజీఎస్) ప్రస్తుత విబిజి రాంజీ నిబంధనలను వర్తింప చేయడం సమంజసం కాదని,వ్యవసాయ కూలీలు ఎలాంటి కొలతలు లేకుండా ఫోటో సిస్టం లేకుండా రోజుకు రూ 600లు వేతనం ఇవ్వాలని,200 రోజుల పనిదినాలను కల్పించాలని జిల్లా కార్యదర్శి జాటోతు కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా నాయకులు ఎదులాపురం గోపాలరావు,బానోతు ధర్మ, బైరు వెంకన్న, జమలయ, మాణిక్యమ్మ, పాపక్క, కోటమ్మ, వీరన్న, వెంకటమ్మ, బొజ్య, దశరథ్ ఉపాధి కూలీ మహిళలు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో ఎంపిక చేసిన లబ్ధిదా రులకు వ్యవసాయ యంత్ర పరిక రాలను పంపిణీ చేశారు. ఆది వారం రైతు వేదిక పెనుబల్లి నందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకు డు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, వైస్ ఛైర్మన్ రాచబోయిన కోటేశ్వర రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వర రావు, మండల వ్యవసాయ అధికారి, పెనుబల్లి మండలం, వ్యవసాయ విస్తరణ అధికారులు కె. నరేష్, జి. నాగ రాజు , కుమారి షర్మిద, లబ్ధి దారులు పాల్గొన్నారు. అనంతరం పెనుబల్లి మండలంలోని పెనుబల్లి , కుప్పెనకుంట్ల, అడవిమల్లెల రైతు వేదికలలో దృశ్య శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా ప్రత్యక్ష ప్రసారం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా జరగనున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మాధవరెడ్డి, వేముల కృష్ణయ్య, పోతురాజు కిషోర్, బుర్రా కోటేశ్వరరావు, మల్లెల రాజా, ఆదినారాయణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**-పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీ**

**-ఇందిరమ్మ గృహ ప్రవేశ వేడుకలో డాక్టర్ మాట్టా**

**కల్లూరు మార్చ్ 22 (సూర్య న్యూస్)**





అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, పేదవాడి సొంతింటి కల నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధి పుల్లయ్య బంజర రోడ్ లో తాళ్లూరి హేమలత , షబీర్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వేడుకల్లో పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని,పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చి బాధ్యత కాంగ్రెస్ పార్టీదని,మొదటి విడత లో నియోజకవర్గంలో3500 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని,ఇండ్లు రాని వాళ్ళు ఎవరు అధైర్య పడొద్దని, అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు ఇండ్లు అందించే బాధ్యత నాదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్, ఏం సి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ గారు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ జిల్లా సమావేశం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 22 :**



లయన్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ చలువాది నగేష్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ రీజయన్ సమావేశం కల్లూరు లోని వి కే ఆర్ కన్వెన్షన్ నందు ఆదివారం జరిగింది. రీజయన్ అవార్డులు జిల్లాలోని సత్తుపల్లి,వైరా, కల్లూరు తల్లాడ, ఖమ్మం ల క్లబ్ లకు సేవా కార్యక్రమాల ఆధారంగా అవార్డు లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ గవర్నర్ చలువాది. నగేష్ మాట్లాడుతూ కల్లూరు క్లబ్ అన్ని సేవ కార్యక్రమాలలోముందుకు వెళుతుందని కల్లూరు క్లబ్ 41 సంవత్సరాలనుండి సేవలు కొనసాగిస్తూ విజయ వంతంగా ముందుకు వెళుతుందని చలువాది తెలిపారు, ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొమ్మ రాజేశ్వరరావు తో పాటు లయన్స్ క్లబ్ గవర్నర్ మదన్ మోహన్ ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి. చందరావు, మున్సిపల్ చైర్పర్సన్ దరావత్ మోహన్ నాయక్.లక్కినేని రఘు.కల్లూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇందోజురమేష్, ప్రధాన కార్యదర్శి కిన్నెర ఆనందరావు, కోశాధికారి. దారా శ్రీను, ఉపాధ్యక్షులు గంగుల. నారాయణరావు, రాయల.నాగేశ్వరావు బ్రదర్స్, జిల్లాల నుంచి వచ్చిన లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్లు కాపా మురళీకృష్ణ, దారా కృష్ణారావుడిస్టిక్ చైర్ పర్సన్, జోన్ చైర్ పర్సన్ జిల్లాలోని పి ఎస్ టి పాల్గొన్నారు చారుగుండ్ల అచ్చుతరావు, పసుమర్తి రాంబాబు, గుర్రం పూర్ణయ్య, అనుమోలు వెంకటేశ్వరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారాలలో గోచికొండ శ్రీదేవికి పద్మశాలి సేవా అవార్డు




ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో తెలంగాణ మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవికి పద్మశాలి సేవ అవార్డు లభించింది. హైదరాబాదులో ఉగాది రోజున పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు శ్రీదేవి గత 20 సంవత్సరాలుగా పద్మశాలి సంఘంలో పలు సేవలు అందిస్తూ, యువకులు, మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా వివిధ రంగాలలో ఎదగాలని అనేక కార్యక్రమాలు నిర్వహించారు. అంతే కాకుండా హైద్రాబాద్‌లో జరిగే అన్ని పద్మశాలిల కార్యక్రమంలో పాల్గొనేవారు. ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం లో కూడా వీరు ఉత్సాహంగా పనిచేస్తున్నారు. సుమారు 8వేల మంది పద్మశాలి లకు సుపరిచితురాలుగా ఉంటూ పద్మశాలి ఉగాది పురస్కారాల లో అవార్డు పొందినందుకు శ్రీదేవి సంతోషం వ్యక్తం చేశారు. తనను ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి అధ్యక్షురాలు కొండా పద్మ ,వల్ల కంటి రాజ్కుమార్, ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా శ్రీ దేవికి ఉగాది పురస్కారం లభించడం పట్ల సంఘం అధ్యక్షులు గోచికొండ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు వలపదాస్ శంకర్ లింగం, ఊరగొండ ధనుంజయ్,గౌరవ సలహాదారు సిరిమల్లె రాజు,వైస్ ప్రెసిడెంట్ గోచికొండ సంజీవరావు, వైస్ ప్రెసిడెంట్ ఆడెపు నరసింహ రావు, వైస్ ప్రెసిడెంట్ మామిడి రమాకాంత్, వైస్ ప్రెసిడెంట్ దోమల మహేశ్వర్,



ప్రధాన కార్యదర్శి సిరిమల్లె రమేష్, కోశాధికారి సిరిమల్లె నాగరాజు, కార్యదర్శి జోగు సతీష్ కుమార్, కార్యదర్శి కర్నాటి వెంకట రాజు, జాయింట్ సెక్రటరీ మొగ్గల శామ్ కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వలపడను రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోచికొండ ఈశ్వర్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కందకట్ల బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట కిశోర్, వడ్డికశెర్ల రాహుల్ లు శుభాకాంక్షలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకం పై ఆధ్యాత్మికవేత్త గరికపాటి నరసింహరావు వ్యాఖ్యలు అమానుషం

ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)–మధ్యాహ్న భోజన పథకం పై ఆధ్యాత్మికవేత్త గరికపాటి నరసింహారావు వ్యంగ్య వ్యాఖ్యలు అమానుషమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు ఎంటెక్ మహేందర్ విమర్శించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం అనేది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొప్ప కార్యక్రమమని,అటువంటి కార్యక్రమం పట్ల వ్యంగ్య వ్యాఖ్యలు చేయడమే కాకుండా "విద్యార్థులను శోభనపు పెళ్లి కొడుకుల్లాగా తయారవుతారు" అంటూ కించపరిచేలా మాట్లాడటం సరైన విధానం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి దశలోని పిల్లలలో ఆకలి, పోషకాహార లోపం మరియు పాఠశాల హాజరు శాతం తక్కువగా ఉండడం వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమం మధ్యాహ్న భోజన పథకమని పాఠశాల పిల్లలకు ఉచిత మరియు పోషకమైన భోజనం అందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని, అటువంటి ఈ పథకం అనేక సానుకూల ప్రభావాలను చూపించిందని పేదరికం కారణంగా తమ పిల్లలను పాఠశాలలకు పంపలేని చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉచిత పోషకాహారం అందించడానికి ఆసక్తిగా చూపి నిరుపేద పిల్లలను పాఠశాలలకు పంపించడానికి ప్రోత్సహించినటువంటి గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఈ యొక్క మధ్యాహ్న భోజన పథకం ద్వారా పాఠశాలలకు వెళ్లే పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగిందని అటువంటి యొక్క కార్యక్రమం పట్ల గరికపాటి నరసింహారావు కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు "అన్నం తినే వాడికి కోడిగుడ్డు పెట్టడం ఎందుకు.." బుద్ధుందా లేదా చదివితే చదువుకోమను లేకపోతే వెళ్లిపోమను కోడుగుడ్డు కోసం పాఠశాలకు వస్తావా. అనే మాటలు నోరు జారడం కాదు అందులో ఎన్నో ఏళ్ల నుండి కడుపులో పేరుకుపోయిన కక్ష విద్వేషం లాగా ఉందని ఆ విద్వేషం పేద పిల్లలు కింది కులాల పిల్లలు చదువుకోవడం మీద ఉంది. అందరూ అన్ని కులాల వారు చదువుకుంటే ఆధిపత్య కులాల వారికి ఎవడు సేవ చేస్తాడనే ఆలోచనతోనే ఆధ్యాత్మికవేత్త గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచనాలను వదిలి సంక్షేమ కార్యక్రమాలు అయిన మధ్యాహ్న భోజన పథకం పై పిచ్చి ప్రేలాపనలు మాట్లాడారని,ఆధ్యాత్మిక ప్రవచనాల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి మధ్యాహ్న భోజన పథకాన్ని మెరుగుపడడానికి రాష్ట్ర ప్రభుత్వాలకి సూచనలు చేయాలి కానీ ఇటువంటి వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.సరస్వతి జ్ఞానం ఉన్న ఇటువంటి వ్యక్తులు బడుగు బలహీన అణగారిన వర్గాల వారికి సరస్వతి కటాక్షం అందించేలా హితవులు పలకాలే గాని అక్కసు వెళ్లగక్కుతూ ఇటువంటి వ్యాఖ్యలు చేయడం నీచమైన పని అని ఇప్పటికైనా సభ్య సమాజాన్ని క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు.

## గ్రంథాలయానికి కూలర్ అందజేసిన అధ్యాపకురాలు సుశీల దేవి



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి ఎండలో చదువుతున్నందుకు వారి కష్టాన్ని గుర్తించిన కొత్తగూడెం ప్రముఖ మానసిక వైద్య నిపుణులు కేకే వర్ధన రావు వారి సతీమణి సుశీల దేవి మహిళా కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకురాలు రూ 9 వేల విలువచేసే కూలర్ ను జిల్లా గ్రంథాలయమునకు వితరణగా ఇచ్చారు. వీరి ఉదార స్వభావన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అభినందించారు. ఇలాంటి దాతలు ముందుకు రావటం వల్ల నిరుపేద మధ్యతరగతి విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలు పొందటానికి అవకాశం గా మారుతుందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథ పాలకురాలు జి మణిమృదుల వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తగూడెం నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–కొత్తగూడెం నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఆదివారం కొత్తగూడెం భజన మందిర్ సెంటర్లోని పద్మశాలి కళ్యాణమండపంలో ఎన్నికల కన్వీనర్ పుట్టా శంకరయ్య ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు.అధ్యక్షులుగా వేముల ప్రసాద్, ఉపాధ్యక్షుడుగా ఇమంది ఉదయ్ కుమార్, కార్యదర్శిగా మాచర్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా మాదాసి మాధవ్ రావు, ట్రెజరర్ గా కేదాసి నవీన్,ఈసీ మెంబర్లుగా వేముల మధుకర్ సామంతుల సత్యనారాయణ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంఘ పెద్దలు ఆముదాల వెంకటనరసయ్య , మోతుకూరి ధర్మారావు, కనుకుంట్ల కుమార్, భోగా నారాయణ , చిప్ప శ్రీనివాస్, సత్యనారాయణ ఇమంది ప్రసాద్, రాము, హరి కృష్ణ, రాజ్ భరత్ గణేష్ అభినందనలు తెలియజేశారు.ఈ నూతన కమిటీ ఆధ్వర్యంలో సంఘ అభివృద్ధి మరింత ముందుకు సాగాలని పద్మశాలి సంఘ పెద్దలందరూ నూతన కమిటీని కోరారు.

# "జీవ కలం" పుస్తక ఆవిష్కరణ, సమీక్షా సభ విజయవంతం



**భద్రాచలం (,టౌన్) మార్చ్ 22 సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఆదివారం"జీవ కలం" పుస్తక ఆవిష్కరణ, సమీక్షా సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సాహిత్యాభిమానులను ఆకట్టుకునే విధంగా అద్భుతంగా జరిగింది.ఈ సందర్భంగా రచయిత గుమ్మల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "జీవ కలం" పుస్తకంలోని భావజాలం, దాని అంతర్భావం, రచనకు ప్రేరణైన అంశాలను విపులంగా వివరించారు. జీవకలం అంటే జీవన సారాన్ని ప్రతిబింబించే కలం అని స్పష్టం చేశారు. తదుపరి సమీక్షకుడు పోలీస్ కవి ప్రసాద్ పుస్తకంలోని ప్రతి అంశాన్ని విశ్లేషిస్తూ తండ్రి, తల్లి, భార్య, సమాజం, అహింస వంటి విలువలను లోతుగా, అర్థవంతంగా వివరించారు. పుస్తకంలో ప్రతిఫలించిన సామాజిక స్పృహ, మానవీయ విలువలు, జీవన సత్యాలను స్పష్టంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కవులు తులసీదాస్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని సభను రంజింప చేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ఇలాంటి విలువలతో కూడిన పుస్తకాలు మరిన్ని రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. మొత్తంగా "జీవ కలం" పుస్తక ఆవిష్కరణ, సమీక్షా సభ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రాయల రాములు, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి వ్యవస్థాపకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఉగాది వేడుకలు

**–పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలో జాతీయ రహదారి పక్కన గల వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ పరాభవనామ తెలుగు సంవత్సర–2026, ఉగాది వేడుకల చివరి రోజు ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని (సత్యనారాయణ),ముత్యాల విశ్వనాథం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అహుతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతు ఎన్నో వ్యయప్రయాసల కోర్చి ఎలాంటి ఆటంకం లేకుండా రాష్టం నలుమూలల నుండి కవులు, కళాకారులను ఉత్సవాలకు హాజరయ్యేలా చేసిన నిర్వాహకుల కృషిని అభినందించారు.అదేవిధంగా కార్పొరేటర్లను సన్మానించి,కళాకారులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్బంగా నిర్వాహకులు నాగా సీతారాములును పట్టు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళా పరిషత్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బిక్కసాని సుధాకర్, అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, డాక్టర్ బుచ్చయ్య, లింగమూర్తి, నాయుడు, రమేష్,ఎల్లారెడ్డి, వ్యాఖ్యాతగా నరసింహ కుమార్,కార్పోరేటర్ లు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో దేవస్థానం, ప్రభుత్వ భూముల అక్రమదారుల ఆట కట్టించండి

**– సిపిఐఎం ఎల్ మాస్ లైన్ పార్టీ ప్రజాపంద డిమాండ్...**



భద్రాచలం ఆర్‌సి సూర్య (మేజర్ న్యూస్)– సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఆదివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశమునకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కె చ్చల రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.భద్రాచలం దేవస్థానం ప్రభుత్వ భూములను వివిధ పలుకుబడితో అన్యాక్రాంతం చేసిన పెద్దల ఆట కట్టించాలని వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.బ్రతుకుదెరువు కోసం కూలినాలి చేసుకొని జీవించే వారి గుడిసెల జోలికి వెళ్ళవద్దని ఆయన అన్నారు.అలాగే ఈ ప్రాంతంలో ఆదివాసి గిరిజన చట్టాలు అమలవుతున్న లంచగొండి అధికారుల అండదండలతో జరుగుతున్న ఉల్లంఘలను అరికట్టాలని ద్విజమెత్తారు.. యే అభివృద్ధి పనులు జరగాలన్న పిసా చట్టం ప్రకారం అమలు చేయాలని సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సహజ వనరులైన అడవులు, ఇసుక, నీరు ,గాలి వంటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.భద్రాచలం ఏజెన్సీలో పిసా 170 వాల్టా అంటే గిరిజన బలమైన చట్టాలు ఉన్నప్పటికీ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ పద్ధతులకు పాల్పడుతున్న వారు ఎంతటి పెద్దలైనా కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల ప్రత్యక్ష కార్యాచరణకు దిగవలసి వస్తుందని కూడా ఆయన ప్రభుత్వ అధికారులను ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు సాయన్న, మునిగేలా శివ ప్రశాంత్, మడకం దేవయ్య, మడివి జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత బంద్ ను అడ్డుకోవడం విడ్డూరం



టేకులపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–ఖమ్మం ప్రాంతంలోని వెలుగుమట్ల గ్రామంలో ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేసిన, వారందరికీ ఇంటి స్థలాలతో పాటు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, హైకోర్టు అమలు చేసిన ఆదేశాలను, అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ ఖమ్మం పట్టణ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని, శాంతియుత బంద్ ను పోలీస్ లు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని, టేకులపల్లి న్యూ డెమోక్రసీ మండల కమిటీ నాయకులు ఆదివారం తెలిపారు.న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ,ఖమ్మం జిల్లా కార్యదర్శి బందారి ఐలయ్య, జిల్లా నాయకులు మందుల రాజేంద్రప్రసాద్, వై ప్రకాష్ ,జానకి ,రమేష్, మోహన్ రావు లతో పాటు సుమారు 50 మందిని పోలీసులు అరెస్టు చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి బోడు రోడ్డు సెంటర్లో నిరసన చేపట్టారు. ఐ ఎఫ్ టి యు .రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ,న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వం పేదవారి ఇళ్లను కూల్చివేయడం సరికాదన్నారు. వెలుగుమట్ల నిర్వాసితులందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి, ఇళ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూక్య.హర్జ ,భూక్య కీర్యా ,బానోతు వెంకటరామ్ ,గుగులోతు రామచంద్రు, భూక్య సైదులు , ఈసం సందీప్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి బడ్జెట్ లో అరకొరగా రూ.45 కోట్లు

**-బోధన సిబ్బంది నియామకం నిల్**
**-అడ్మిషన్ల కోసం మొగ్గు చూపని విద్యార్థులు**
**-యూనివర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపాలి**
**-మైనారిటీ సంఘం రాష్ట్ర అద్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని డా. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్శిటీకి ప్రభుత్వం శు క్రవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో అరకొరగా రూ. 45 కోట్లు నిధులు కేటాయించిందని మైనారిటీ సంఘం రాష్ట్ర అద్యక్షుడు ఎండి. యాకుబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్థాపించిన డా. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రస్తుతం లక్ష్యాల దిశగా ముందుకు సాగడంలో విఫలమవుతోందని విమర్శించారు. ఈ ఏడాది సుమారు రూ.45 కోట్ల వ్యయం కేటాయించినప్పటికి అవి అరకోరగా మాత్రమే సరిపోతాయన్నారు. యూనివర్సిటీ ప్రగతి, మౌలిక సదుపాయాల అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగకపోవడం, బోధనా సిబ్బంది నియామకాలు లేకపోవడం, విద్యార్థుల ప్రవేశాలపై నిరుత్సాహకర పరిస్థితులు నెలకొనడం వంటి అంశాలు ఈ యూనివర్సిటీ భవిష్యత్తుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రత్యేకంగా, బోధన సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తిగా నిలిచిపోవడం వల్ల విద్యా ప్రమాణాలపై ప్రభావం పడుతోందన్నారు.యూనివర్సిటీలో 54 మంది సిబ్బంది అవసరం కాగా నేటి వరకు ఒక్కరిని కూడా నియమించకపోవటం విస్మయాన్ని కలిగిస్తుందని, ఇదే సందర్భంలో సరైన ఫ్యాకల్టీ లేకపోవడంతో విద్యార్థులలో నమ్మకాన్ని దెబ్బతీస్తుందన్నారు. గత ఏడాది బి. ఎస్సీ జియాలజీ, ఎన్విరాన్ మెంటల్ సైన్స్ లలో 120 సీట్లు ఉండగా , కేవలం 51 మంది విద్యార్దులు మాత్రమే ప్రవేశాలు పొందారని, అదేవిధంగా ఎం.ఎస్సీ జియాలజి, ఎం.ఎస్సీ ఎన్విరాన్ మెంటల్ సైన్స్ లలో 80 సీట్లకు గాను కేవలం 11 మంది విద్యార్దులు మాత్రమే అడ్మిషన్లు పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ వర్గాలు రూ. 300 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపగా కేవలం రూ.45 కోట్లు మంజూరు చెయ్యటం శోచనీయమన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి డా. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి ఇతర యూనివర్సిటీలకు నిధులు మంజూరు చేసే విధంగా నిధులు పెంచి యూనివర్సిటీ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**– జిల్లా కలెక్టర్ అంకిత్.**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –నేడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఓపెన్ కాస్ట్ ను సందర్శించిన సింగరేణి డైరెక్టర్



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–కోయగూడెం ఉపరితల గనిని సింగరేణి డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆదివారం సందర్శించారు. ఓపెన్ కాస్ట్ వ్యూ పాయింట్ నుండి గని పనులను పరిశీలించి, బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలపై అధికారులతో సమీక్షించారు. ఓబి బ్లాస్టింగ్, యంత్రాల పనితీరుపై ఆరా తీశారు.బొగ్గు ఉత్పత్తిలో వేగం పెంచుతూనే, రక్షణచర్యంలో ఏమాత్రం రాజీపడకూడదని,సంబంధించిన అధికారులకు సూచించారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు.

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ గ్రామపంచాయతీ రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన, దృశ్య–శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా ప్రత్యక్ష ప్రసారం రైతు నేస్తం కార్యక్రమం మండల రైతులు వీక్షించారు.ఈకార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, మండల వ్యవసాయ అధికారి. అన్నపూర్ణ, ఏఈఓ లు శ్రావణి, విశాల, సర్పంచులు కోరం హనుమంతు, బానోత్ పూర్ణ, కంగళ లక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, లక్కినేని శ్యామ్,పోశాలు,కాలే ప్రసాద్, లక్ష్మయ్య,బానోత్ రవి, నాగేశ్వరావు, నగేష్, సంజయ్,సుఖ్య, అశోక్,బన్సీ లాల్,మూడ్ గణేష్,రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఫెయిర్

## – ముఖ్యఅతిథి నగర మేయర్ పునకొల్లు నీరజ



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో స్వర్ణభారతి ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథి నగర మేయర్ పునకొల్లు నీరజ హాజరయ్యారు . వారి చేతుల మీదుగా ప్రారంభించటం జరిగింది . ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ యూనివర్సిటీలు ఒకే వేదికలో పాల్గొనటం విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగం మరియు అన్ని వివరాలు తెలుసుకోవటనికి చక్కని అవకాశం అని అన్నారు . మారుతున్నా కాలాన్ని బట్టి విద్యార్థులు కోర్స్ ఎన్నుకోవడం పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు . ఈ కార్యక్రములో ఐసిఎఫ్ఏఐ మల్లారెడ్డి , కేఎల్ యూనివర్సిటీ , ఏఎంఐటివై పిపిఎస్ యు ఎన్ ఐ ఎం ఎస్ యూనివర్సిటీ తో పాటు పాలు యూనివర్సిటీలు పాల్గొన్నారు . ఈ కార్యక్రమములో తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు తారక్ గౌడ్ , కార్పొరేటర్ వైష్ణవి ప్రసన్నకుమార్ , అమరగని వెంకట్ గౌడ్ , నాగరాజు గౌడ్ , గణేష్ నాయక్ , వెంకీ నాయుడు , మురళి , శ్రీనివాస్ గౌడ్ , శ్యామ్ రెడ్డి , వట్టికొండ శ్రీనివాస్ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పలువురు విద్యావంతులు పాల్గొన్నారు .

# విద్యార్థుల భవిష్యత్తు కు ఎడ్యుకేషన్ ఫెయిర్ దోహదం

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

విద్యార్థుల భవిష్యత్తు కు ఎడ్యుకేషన్ ఫెయిర్ లు నాంది అని ఎస్.బి. ఐ.టి.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గుండాల ధాత్రి,ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ అన్నారు.కళాశాలలో వివిధ కళాశాలల ప్రతినిధులతో ఆదివారం జరిగిన ఎడ్యుకేషన్ ఫెయిర్ బి2006కు అనూహ్య స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి వారు అతిథులు గా హాజరై మాట్లాడారు.ఇటువంటి కార్యక్రమాల వల్ల పిల్లలను ఏ కళాశాలలో చేరి ్ంచాలో తల్లిదండ్రులకు అవగాహన వస్తుందన్నారు.పిల్లలు కూడా ఆయా కళాశాలలో వున్న సౌకర్యా ల పై అవగాహన పెంచుకొని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అదిరోహించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల బాద్యులతో పాటు ఎస్.బి. ఐ.టి.కళాశాల వైస్ ప్రెసిడెంట్ శ్రీ చైతన్య,డైరెక్టర్లు ఏ వివి శివప్రసాద్,గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క









**మధిర–సూర్య మేజర్ న్యూస్:**

మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆదివారం నాడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర మండలం సిరిపురంలో నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను ఐటిఐ భవనాలను పరిశీలన చేశారు. నిర్ణీత సమయంలో గా భవన నిర్మాణాలన్నీ పూర్తి కావాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యాన్ని సహించేది లేదని అధికారులకు తేల్చి చెప్పారు. నిర్మాణ పనుల పురోగతిపై ఆయన అధికారులతో అక్కడికక్కడే సమీక్ష జరిపారు.నిర్మాణంలో ఎక్కడ నాణ్యత పై రాజీ పడవద్దు అని స్పష్టంగా చెప్పారు. నిర్మాణ సామగ్రి విషయంలోనూ నిబంధనలు అనుసరించి ముందుకు వెళ్లాలని స్పష్టంగా చెప్పారు. నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.

# పద్మశాలీలు విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలి

## – తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో 4వ వార్షికోత్సవం రిటైర్డ్ ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు శ్రీ దుస్సా సత్యనారాయణ అధ్యక్షతన ఐఎంఏ హాల్ నందు నిర్వహి ంచడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా తెలం గాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి పాల్గొని మాట్లాడారు . పద్మశాలి అంత ఐక్యంగా ఉండి విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు . జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , రిటైర్డ్ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి కొండల్ రావు లు పద్మశాలి సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు . ఈ కార్యక్రమంలో ఐ క్యాంపు , హెల్త్ క్యాంపు , మ్యాజిక్ షో మరియు రిటైర్డ్ ఉద్యోగులు ఉ సింగర్ శ్రీలక్ష్మి చక్కని పాటలు పాడారు . అష్టలక్ష్మి కార్యక్రమం ద్వారా 8 మంది మహిళలకు లక్కీ డ్రా ద్వారా బహుమతి ప్రధానోత్సవం చేశారు . ఇటీవలే రిటైర్డ్ అయినా ఉద్యోగుల్ని సన్మానించడం జరిగినది . నిరుపేద పద్మశాలి కుటుంబంలో చనిపోయిన ఏనుగుల రాంబాయమ్మ కుటుంబానికి 8000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శీను , యువజన విభాగ అధ్యక్ష కార్యదర్శులు సంపత్ , వీరభద్రం , మహిళా అధ్యక్షురాలు గడ్డం సునీత , వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి , కందుల రమాదేవి , రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గ సభ్యులు కందుల సత్యనారాయణ , నాగేశ్వరరావు , అప్పారావు , పారుపల్లి సత్యనారాయణ , దేవరశెట్టి సత్యనారాయణ , ముసునూరు రామారావు , వెంకటేశ్వర్లు , శ్రీనివాసరావు , రమేష్ బాబు పాల్గొన్నారు..



